క్లుప్తంగా

హై సెక్యూరిటీ సర్టిఫికెట్స్ పేపర్లు పంపిణీ


సచివాలయాకు అందించిన హై సెక్యూరిటీ సరిఫికెట్స్ పేపర్లు

ఉదయగిరి: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు జారీ చేసేందుకు హైసెక్యూరిటీ సర్టిఫికెట్ పేపర్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ డీ ఈశ్వరమ్మ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు సచివాలయాల ద్వారా అందించే సర్టిఫికెట్లపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రం ఉండేదన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో సర్టిఫికెట్లపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మ లేకుండా ధ్రువపత్రాలు జారీ చేసేలా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రింటెడ్ ధ్రువ పత్రాలు అందించిందన్నారు.

రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాసులు

ఆత్మకూరు: ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన ఘటన పట్టణంలో చెర్లోయడవల్లి అడ్డరోడ్డు సమీపంలో మంగళవారం జరిగింది. బాధితుల సమాచారం మేరకు.. శ్రీనివాసులు (24) చెర్లోయడవల్లి రోడ్డు నుంచి బైక్‌పై నెల్లూరుపాళెం వస్తున్నాడు. అదే సమయంలో అతనికి ఎదురుగా ఎస్‌కే మస్తాన్ బైక్‌లో వస్తుండగా రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. శ్రీనివాసులు తలకు తీవ్ర గాయాలు కావడంతో సమీపంలోని వారు బాధితుడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరుకు తరలిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి పనుల తనిఖీ


ఉపాధి పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ వెంకట్రావు

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లిలో జరుగుతున్న చెక్ డ్యామ్ పనులను డ్వామా పీడీ వెంకట్రావు మంగళవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మర్రిపా డు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారని, దీంతో అదనంగా 50 రోజులు పని దినాలు పెరిగాయన్నారు. ప్రతి ఒక్కరూ కొలతల ప్రకారం రోజుకు సగటున రూ.272 కూలి వచ్చే విధంగా పని చేయాలని సూచించారు. వేసవి ప్రారంభమైన నేపథ్యంలో కూలీలు ఉదయాన్నే వచ్చి పని చేసుకుని త్వరగా ఇంటికి వెళ్లాన్నారు. ఉద్యానశాఖ ద్వారా నిమ్మ, మామిడి, బత్తాయి చెట్లు అందజేస్తున్నామని, ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ నారాయణ, ఈసీ మల్లికార్జున, టీఏ రవీంద్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కిలో పొగాకు గరిష్ట ధర రూ.230

కలిగిరి: కలిగిరి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం కిలో పొగాకుకు గరిష్ట ధర రూ.230 లభించింది. జనరల్ క్లస్టర్ రైతులు 250 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకురాగా 224 బేళ్లను కొనుగోలు చేశారు. 26 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. వేలం నిర్వహణాధికారి మహేష్‌కుమార్ మాట్లాడుతూ కిలో పొగాకుకు కనిష్ఠంగా రూ.221 పలకగా, సగటున రూ.229.42 లభించిందన్నారు. వేలంలో 14 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు.

ఎన్నికల కోడ్ అమలు తీరు పరిశీలన


అధికారులకు సూచనలు ఇస్తున్న కన్నమనాయుడు

సంగం: జిల్లా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారి కన్నమనాయుడు మండలంలో ఎన్నికల కోడ్ అమలును పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయాల పరిసరాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎటువంటి ప్రచార పోస్టర్లు, బ్యానర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిరావు, ఎంఈఓలు జానకీరాం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

- ప్రజల సంక్షేమానికి, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట
- డీబీటీ, నాన్ డీబీటీల కింద రూ.35 కోట్లు అందించాం
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి


వృద్ధురాలి సమస్య అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణాభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేశామని, ఐదేళ్లలోనే ఎంతో అభివృద్ధిని సాధించామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే.. పల్లె సీమల నుంచి పట్టణాల వరకు సుభిక్షంగా ఉంటాయన్నారు. మంగళవారం మండలంలోని చౌటభీమవరం, గుడిపాడు, రంగన్నపాడు, అబ్బాసాహెబ్‌పేట, కొత్తపల్లి గ్రామాల్లో విజయీభవ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి అందిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ జగనన్నను ఆశీర్వదించాలని కోరుతూ విజయీభవయాత్రను కొనసాగించారు. ఐదేళ్లలో ప్రతి సామాజికవర్గం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఏం చేశారో వివరించి అప్పుడు ఓట్లు అడగాలన్నారు. దళారులతో పని లేకుండా నేరుగా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందేలా చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. జగన్న అందించిన సంక్షేమనికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సంక్షేమాభివృద్ధికి రూ.35 కోట్లు

గడిచిన ఐదేళ్లలో చౌటభీమవరం, గుడిపాడు పంచాయతీల పరిధిలో ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాభివృద్ధి కోసం రూ.35 కోట్లు అందజేసినట్లు వివరించారు. ఒక్క చౌటభీమవరంలో డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ప్రజలకు రూ.15.36 కోట్లు అందజేశామని వివరించారు. అదే టీడీపీ పాలనలో రూ.కోటి మించి ఇవ్వలేదని గుర్తు చేశారు. వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 12 బోర్లు వేశామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలు అభివృద్ధి పనులకు అందజేశామన్నారు. 409 మంది రైతుల భూ సమస్యలు పరిష్కరించామనారు. గుడిపాడు పంచాయతీలో సంక్షేమాభివృద్ధి కోసం రూ.20 కోట్లు అందజేసినట్లు వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలతో మౌలిక వసతులు కల్పించామన్నారు. 21 బోర్లు ఏర్పాటు ద్వారా రూ.20 లక్షలు అందజేశామన్నారు. 209 మంది రైతుల సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలందరూ సహకరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి తిరుమలనాయుడు, కృష్ణయ్య, డాక్టర్ ప్రణీత్, అశోక్, కోటిరెడ్డి, మాజీ కో–ఆప్షన్ రియాజ్ అహ్మద్, జిలానీ, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, పిచ్చిరెడ్డి, సింగారెడ్డి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్‌కు మద్దతివ్వండి


ప్రచార రథంపై ప్రజలకు అభివాదం తెలుపుతున్న రాజగోపాల్‌రెడ్డి

- ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి

వింజమూరు (ఉదయగిరి): సమాజంలోని అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మద్దతివ్వాలని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని బొమ్మరాజుచెరువు, వింజమూరు బీసీ కాలనీ, జైభీంనగర్, జీబీకేఆర్ ఎస్టీ కాలనీల్లో మంగళవారం విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఆయా కాలనీల్లోని ప్రజలు రాజగోపాల్‌రెడ్డికి హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రెండో సారి జగన్‌ను సీఎం చేసుకోవాలన్నారు. టీడీపీ, ఎల్లో మీడియా చేసే దుష్ప్రచారాలను నమ్మకుండా ప్రజల పక్షాన నిలిచే జగనన్నను ఆదరించి ఫ్యాను గుర్తుపై ఓటేయాలని కోరారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి మేకపాటి కుటుంబం 43 ఏళ్ల నుంచి ఎంతో కృషి చేస్తోందని, తనకు ఒక్క అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి ప్రలోభ పెట్టాలని ప్రయత్నించే టీడీపీ నేతలను నమ్మవద్దన్నారు. 2014లో ఆరొందల అబద్ధాలాడి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిన 99 శాతం హామీలు అమలు పరిచి దేశంలోనే ప్రత్యేకమైన గుర్తింపు పొందారన్నారు. పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే ఈ ఎన్నికల పోరులో దివంగత సీఎం రాజశేఖరరెడ్డి బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డికి రెండు ఫ్యాను గుర్తులపై ఓట్లేసి జగనన్నను సీఎంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ ఎస్.సుజన, పార్టీ మండల అధ్యక్షుడు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు మలిరెడ్డి విజయ్‌రెడ్డి, పల్లాల కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిలకూటం క్షేత్రం.. శోభాయమానం



బిట్రగుంట: ప్రసిద్ధ కొండబిట్రగుంట బిలకూట క్షేత్రం బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా మారింది. కొండ దిగువ నుంచే ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ దీపాలు, దేవతామూర్తుల విద్యుత్ కటౌట్‌లు, కొండపైన ఏర్పాటు చేసిన లైటింగ్‌తో బిలకూట క్షేత్రం దేదీప్యమానంగా ఉంది. తొలి రోజు భక్తులు తాడికి ప్రారంభమైంది.


విద్యుత్ దీపాలతో నూతన శోభను సంతరించుకున్న బిలకూట క్షేత్రం

ఎన్నికల కోడ్ అనుసరించాలి


గండిపాళెం పంచాయతీ కార్యాలయం వద్ద శిలాఫలకాలను మూసివేసిన అధికారులు

ఉదయగిరి: మండలంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్‌ను అనుసరించి పని చేయాలని మండల మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారిణి డీ ఈశ్వరమ్మ తెలిపారు. ఆమె మంగళవారం మండలంలోని గండిపాళెం, వెంగళరావునగర్ గ్రామాల్లో కోడ్ అమలును పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రచార శిలాఫలకాలను గుర్తించి వాటిని పూర్తిగా మూయించివేశారు. ఆమె వెంట ఈఓపీఆర్డీ ఎస్.మల్లికార్జునరావు, సిబ్బంది ఉన్నారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

అల్లూరు: పౌష్టికాహారాన్ని గర్భిణులు తప్పనిసరిగా తీసుకుని ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎ.రాజేశ్వరి తెలియజేశారు. మండలంలోని ఇందుపూరు అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతల పిల్లలు ప్రతి రోజు సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. ఎంసీపీ కార్డు ప్రాముఖ్యతను తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీలు ఇందిరమ్మ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసులు

ఉదయగిరి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు నియమించబడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై కోడ్ పర్యవేక్షణ జిల్లా నోడల్ అధికారులు వెంకట్రావు, శ్రీనివాసులు మంగళవారం అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు నియమించబడిన ఉద్యోగులకు ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో ఎలాంటి తప్పిదాలు లేకుండా బ్యాలెట్ ఫారాలు పూర్తి చేసి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ప్రతి మండలం నుంచి డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్, ఆర్‌ఐలకు అవగాహన కల్పించామన్నారు. వారు అందుబాటులో ఉండి గెజిటెడ్ అధికారులతో సంతకాలు చేయించి పోస్టల్ బ్యాలెట్‌ను బాక్స్‌లో వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్, ఏఆర్వో నెహ్రూబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

415 మందికి వైద్య పరీక్షలు


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

సోమశిల: మండలంలోని మినగల్లులో మంగళవారం ఆరోగ్య సురక్ష క్యాంపును అనంతసాగరం పీహెచ్‌సీ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న 415 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రావణి, విజయలక్ష్మి, ఎంపీడీఓ తాజ్ మస్రూర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

LOSS OF ORIGINAL LINK DOCUMENT

My Client Sri **Dodla Vinaya Kumar Reddy** S/o. Rama chandra Reddy, D.No: 9-1-1A, Kalugolamma Peta, Beside Manasa Theatre, Kavali, SPSR Nellore dt., Cell No: 98481 88773, have lost the **Original Link Document No: 2265/1990** of Virugambakam SRO Office in the name of **Smt. K.Parvathi** while send it along with other documents for xerox purpose near VITS College, Kavali. If any found please inform either to the above address or to under mentioned address.

K.SRINIVASULU REDDY
Advocate, D.No.10-26-4,
Co-op Colony, Kavali,
SPSR Nellore District. A.P.
Cell : 77806 23329

ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ


అంకురార్పణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

- బిలకూట క్షేత్రంలో మొదలైన వేడుకలు
- జిల్లా నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తులు

బిట్రగుంట: ప్రసిద్ధ కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలకు మంగళవారం రాత్రి వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ చేశారు. ఆలయ ప్రధానార్చకులు వీపూరి సత్యనారాయణాచార్యులు, ఆలయ పాలకమండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, ఈఓ రాధాకృష్ణ ఆధ్వర్యంలో అర్చక బృందం విశ్వక్సేనుని పూజతో అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆలయ ఆవరణలోని పుట్టమట్టిని సేకరించి దానిపై పాలాభిషేకంతో చెమ్మగిల్లిన నవధాన్యాలను చల్లి మట్టితో కప్పారు. అనంతవిశ్వానికి, మానవ మనుగడకు ప్రకృతే ఆధారమని చాటే పరమార్థంతో అంకురార్పణకు శ్రీకారం చుట్టారు. పుట్టమట్టిలో ఉంచిన నవధాన్యాలు సకాలంలో మొలకెత్తే విధంగా జిల్లేడు ఆకులను కప్పి ప్రత్యేక పూజలు చేశారు. అంకురార్పణకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం నుంచి మెట్ల పూజలో పాల్గొన్న మహిళలు అంకుర్పాణ అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వర్ణవర్ణం సర్వశ్రేష్ఠం

బ్రహ్మోత్సవాల అంకురార్పణలో భాగంగా పుట్టమట్టితో కప్పిన నవధాన్యాలు మొలకెత్తే వర్ణం ఆధారంగా ఉత్సవాల శ్రేష్ఠత ఆధారపడి ఉంటుందని ఆలయ ప్రధానార్చకులు వీపూరి సత్యనారాయణాచార్యులు తెలిపారు. అంకురార్పణలో ఉంచిన ధాన్యాలు స్వర్ణవర్ణంలో మొలకెత్తితే ఉత్సవాలు సర్వోత్తమంగా, శ్వేత వర్ణంలో మొలకెత్తితే మధ్యమంగా, చిత్రవర్ణంలో మొలకెత్తితే అధమంగా ఉంటాయని వివరించారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం తిరుమంజనం, రాత్రికి ధ్వజారోహణ (కొడిముద్దలు), శేషవాహన సేవ, పూలంగి సేవ నిర్వహించనున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి తెలిపారు.

నేడు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విజయీభవ యాత్ర

సోమశిల: మండలంలోని కె.వడ్డీపాళెం, కొత్తపల్లి, కాకురువారిపల్లి, వెంగమనాయుడుపల్లి, కచిరిదేవరాయపల్లి గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయీభవయాత్ర నిర్వహిస్తారని జెడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి జరుగుతుందని, మండలంలోని వైఎస్సార్‌సీపీ నేతలు కార్యకర్తలు, అభిమానులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనాలని కోరారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు

ఆత్మకూరురూరల్: ఈ నెల 25న పౌర్ణమిని పురస్కరించుకుని అరుణాచలం గిరిప్రదక్షణకు వెళ్లే భక్తుల కోసం ఆత్మకూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సు ఏర్పాటు చేశామని డిపో మేనేజరు కరీమున్నీసా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీ ఉదయం 8 గంటలకు ఆత్మకూరు డిపో నుంచి ఈ బస్సు అరుణాచలం బయలుదేరుతుందని రానుపోను ఒక్కో టిక్కెట్ ధర రూ.1400 నిర్ణయించామన్నారు. మార్గమధ్యంలో కాణిపాకం, సిరిపురం, అరుణాచలం గిరిప్రదక్షణకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. వివరాలకు డిపో మేనేజరు 9959225645, సీఐ 9966009395, బస్ కండెక్టర్ 8555929504 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

గంగమ్మ ఆలయంలో చోరీ యత్నం


ఆలయంలో గ్రామస్తులను విచారిస్తున్న పోలీసులు

సోమశిల: పంచలోహ విగ్రహాల అపహరణ కోసం దుండగులు విఫలయత్నం చేశారు. ఈఘటన అనంతసాగరం మండలం ఆమనిచిరువెళ్ల చెరువు కట్ట సమీపంలో ఉన్న గంగమ్మ ఆలయంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల సమాచారం మేరకు.. పలువురు దుండగులు ఆమనిచిరువెళ్లలోని గంగమ్మ ఆలయంలోకి చొరబడ్డారు. తొలుత హుండీని ఎత్తుకెళ్లి అందులో నగదు లేకపోవడంతో హుండీని బయటపారేశారు. ఆలయంలోని బీరువాలో ఉన్న చీరలు, వస్తువులను చెల్లాచెదురు చేశారు. ఆలయంలోని పంచలోహ విగ్రహాల అపహరణకు ప్రయత్నించారు. గర్భగుడిలోకి వెళ్లడానికి మూడు ఇనుప గ్రిల్ గేట్లు ఉండడంతో వాటిలో రెండింటిని కట్ చేశారు. ఈలోగా స్థానికులు రావడంతో దుండగులు పరారీ అయ్యారు. ఈ ఘటనపై గ్రామస్తులు పోలీసుకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆక్రమణలను అడ్డుకున్న ఇరిగేషన్ అధికారులు

ఆత్మకూరు: పట్టణంలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద ఇరిగేషన్ శాఖ స్థలంలో ఓ మసీదు నిర్మాణం కోసం ప్రయత్నిస్తుండగా మంగళవారం అధికారులు అడ్డుకున్నారు. ఆ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, గతంలోనే వారికి చెప్పినా తిరిగి నిర్మాణ పనులు చేయిస్తుండడంతో అడ్డుకున్నట్లు సంబంధిత శాఖ సిబ్బంది పేర్కొన్నారు. అది ఇరిగేషన్ స్థలమని బోర్డు ఏర్పాటు చేశారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి


మడపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చేజర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి కుటుంబానికి కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించారని, రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించాలని స్థానిక నాయకులు ఓటర్లను కోరారు. మంగళవారం సాయంత్రం మండలంలోని మడపల్లి దళితవాడలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నుంచి ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మడపల్లి ఎంపీటీసీ పూనూరు భారతి, వైఎస్సార్‌సీపీ నాయకులు వర్లపల్లి పెంచలయ్య, ఎల్ వసంత, జె.కొండయ్య పాల్గొన్నారు.


శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము
పెంచలకోన క్షేత్రము, రాపూరు (మం), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.సి.నెం.14/2024 &17/2024 తేది.20.03.2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన & సీల్డు టెండరు ప్రకటన

2024 మే నెలలో జరగబోవు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు దేవస్థాన నిధులతో మంజూరు కాబడిన **మూడు (3)** అభివృద్ధి పనులు ఒక్కొక్క పని అంచనా విలువ **రూ.10.00 లక్షలుకు ఇ-టెండర్లు** కోరబడుచున్నవి. టెండర్లు డాక్యుమెంట్ల లభ్యత మరియు ఇతర వివరములు **తేది: 20.03.2024** నుండి **https://tender.apeprocurement.gov.in** నందు చూడగలరు.

సదరు దేవస్థానము నందు **రెండు (2)** ఎలక్ట్రిక్ పనులకు గాను **సీల్డు టెండర్లు** కోరబడుచున్నవి. రెండు (2) ఎలక్ట్రిక్ పనుల అంచనా విలువ **రూ.8.75 లక్షలుకు** అర్హత కలిగిన కాంట్రాక్టరుల నుండి **సీల్డు టెండర్లు** కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్స్ కొరకు **తేది:23.03.2024 నుండి తేది: 05.04.2024 ఉ.గం.11:30 ని.ల వరకు** దేవస్థాన కార్యాలయము నందు టెండరు దరఖాస్తుతో పాటుగా టెండరు షెడ్యూల్ ధర **రూ.500/-** మరియు టెండరు ధరావత్తు సొమ్ము **రూ.5,000/-** నగదు రూపములో గానీ లేదా బ్యాంకు డి.డి. రూపములో గాని చెల్లించి పొందవచ్చును. **తేది: 06/04/2024 మ.గం.11:00 ని.ల వరకు** మాత్రమే పూర్తి చేసిన టెండరు షెడ్యూల్స్ కార్యాలయము నందు గల టెండరు బాక్సు నందు వేయవలెను. తదుపరి అదే రోజున **మ.గం.01:00 ని.లకు** దేవస్థాన కార్యాలయములో హాజరైన టెండరుదారులు లేక వారి అధీకృత ప్రతినిధుల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. ఏ కారణమూ తెలుపకనే టెండర్లు తిరస్కరించుటకు మరియు సమ్మతించుటకు పై దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారికి పూర్తి హక్కు కలదు. మరిన్ని వివరములను దేవస్థాన కార్యాలయము పని వేళలలో తెలుసుకొనవచ్చును.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 08621-221604 సం/- **కె.విజయసాగర్‌బాబు**
& Gmail: eo.penchalakona@gmail.com ఉప కమీషనరు & కార్యనిర్వహణాధికారి

శ్రద్ధాంజలి



శ్రీమతి ఈతముక్కల కౌసల్యమ్మ గారు, కావలి

మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషులు
శ్రీ ఈతముక్కల బాలమురళీరెడ్డి గారి తల్లి
శ్రీమతి ఈతముక్కల కౌసల్యమ్మ గారి మరణం పట్ల చింతిస్తూ...
వారి పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చమని ఆ దేవుని వేడుకుంటూ...
అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

పోతుగంటి మురళి	పొనుగంటి లక్ష్మీనరసింహం
కర్నాటి రమేష్	మట్ట శివ సుబ్రమణ్యం
పేపర్ల రోశయ్య	రాజా రమణయ్య
తిరుపతి శ్రీనివాసులు	కొప్పరపు వెంకటేశ్వర్లు
పచ్చిపులుసు మారుతి ప్రసాద్	కందేపి శ్రీనివాసులు
సయ్యద్ యాసీన్	పూనాటి వెంకటరావు